# క్యాటగిరీ : జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్ అవార్డు - హెల్త్ కేర్

**విజేత పేరు :** మహావీర్ డయాలసిస్ సెంటర్

---

హెడ్ అఫ్ ట్రస్ట్ : Mr. పి .సి .పరేఖ్ (Retd. IAS) - చైర్మన్

సంస్థ : భగవాన్ మహావీర్ జైన్ రిలీఫ్ ఫౌండేషన్ ట్రస్ట్ | ఎస్టాబ్లిషెడ్ : July 2009 | ప్లేస్ : హైదరాబాద్

## ప్రొఫైల్:

ఆధునిక జీవన శైలి కారణంగా కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్యా రోజురోజుకి పెరిగిపోతుంది. డయాలసిస్ చేయంచుకోవాలి అంటే నెలకి వేలరూపాయిలు ఖర్చు అవుతున్నాయి .అంత ఖర్చు భరించలేని నిరుపేదలకు అది నరకమే.

అలాంటి వారికీ అండగా నిలుస్తుంది మహావీర్ డయాలసిస్ సెంటర్ . మానవ సేవయే మాధవ సేవ అని నమ్మిన 16 మంది సహృదయులు 2009 లో భగవాన్ మహావీర్ జైన్ రిలీఫ్ ఫౌండేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు .ఈ ట్రస్ట్ అధ్వార్యం లో జంట నగరాలలో మహావీర్ డయాలసిస్ సెంటర్ నిర్వహిస్తున్నారు.

నిరుపేదల నుండి నామమాత్రపు రుసుముతో డయాలసిస్ చేస్తూ వారి కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకొని పోకుండా కాపాడుతున్నారు.

ప్రస్తుతం జంట నగరాలలో 5 కేంద్రాలలో 160 డయాలసిస్ యంత్రాలతో కిడ్నీ రోగులకు సేవలు అందిస్తున్నారు .నెలకు 1100 పేషెంట్స్ కు 11 ,500 డయాలసిస్ సెషన్స్ జరుగుతుంటాయి .ప్రార్ధించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అని చట్టి చెపుతున్న భగవాన్ మహావీర్ జైన్ రిలీఫ్ ఫౌండేషన్ ట్రస్ట్ కు హెల్త్ కేర్ క్యాటగిరీ లో జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్ అవార్డు తో సత్కరిస్తుంది సాక్షి మీడియా గ్రూప్స్.